నేడు డయల్ యువర్ డీఎం

మెహిదీపట్నం, ఏప్రిల్ 10 : మెహిదీపట్నం డిపో పరిసర ప్రాంత ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించడానికి తగు సూచనలు, సలహాల గురించి, ప్రయాణికుల నుంచి వారి అభిప్రాయాలను తెలుసుకొనుటకు మెహిదీపట్నం ఆర్టీసీ డిపోలో శుకవారం నేడు డయల్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఉంటుంది. మీ సూచనలు సలహాలు అభిప్రాయాలను తెలియ చేయాలని ఒక ప్రకటనలో డిపో మేనేజర్ బీవీకే మూర్తి తెలిపారు. ప్రయాణికులు సంప్రదించాల్సిన ఫోన్ నం. 9959226133

మీసేవ కేంద్రాల నిర్వాహకులకు తాసీల్దార్ వార్నింగ్

వీరాబాయి తాసీల్దార్

అంబర్‌పేట, ఏప్రిల్ 10 : అంబర్‌పేట మండల పరిధిలో ఉండే మీసేవ కేంద్రాల నిర్వాహకులకు తాసీల్దార్ వీరాబాయి గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఇటీవల కొన్ని కేంద్రాలలో దరఖాస్తుదారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడం, అవసరం లేకున్నా అఫిడవిట్ చేసి ఇబ్బందులకు గురి చేయడం వంటి విషయాలపై తాసీల్దార్‌కు ఫిర్యాదులు అందాయి. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారి నుంచి కూడా మీసేవా నిర్వాహకులు తాము అన్ని చూసుకుంటామని చెప్పి డబ్బులు వసూలు చేయడం ఆమె దృష్టికి రావడంతో శుక్రవారం మండల కార్యాలయంలో అందరు మీసేవ నిర్వాహకులను పిలిచి వార్నింగ్ ఇచ్చారు. ఎవరైనా అక్రమాలు, అవినీతికి పాల్పడితే మీసేవ కేంద్రాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

సన్మానం

సిటి సివిల్ కోర్టు నూతన అధ్యక్షుడు వినయ్‌కుమార్‌ను సన్మానిస్తున్న అడ్వకేట్ ఖదర్‌షరీఫ్

అంబర్‌పేట, ఏప్రిల్ 10: సిటీసివిల్ కోర్టు నూతన అధ్యక్షునిగా ఇటీవల ఎన్నికైన వినయ్‌కుమార్, ఉపాధ్యక్షుడు అజయ్ కుమార్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మహ్మద్ అఫ్జల్ పాషలను బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు ఖదర్‌షరీఫ్ గురువారం సన్మానించారు. నాంపల్లిలోని అసోసియేషన్ కార్యాలయంలో వారిని సత్కరించారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

● ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే వెంకటేశ్

కార్యక్రమంలో మాట్లాడుతున్న దాసోజు శ్రవణ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

మెహిదీపట్నం ఏప్రిల్ 10 : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పనిచేసిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని, పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయడానికి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ అన్నారు. శుక్రవారం కార్వాన్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కే శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు అన్ని రకాల పథకాలను అమలు చేసిన ఘనత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అని అన్నారు. ఏప్రిల్ 27వ తేదీన నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను బ్రహ్మాండంగా నిర్వహించే విధంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు శ్రీధర్ సాగర్, గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ సమావేశం

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నేపథ్యంలో గురువారం సాయంత్రం నాంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ నెల 27 వ తేదీన నిర్వహించనున్న బహిరంగ సభకి నాంపల్లి నియోజకవర్గం నుంచి వెళ్లే ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్, అంబపేట నియోజకవర్గం ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ పలు అంశాలపై సూచనలు చేశారు. నాంపల్లి నియోజకవర్గం పార్టీ ఇన్‌చార్జి సీహెచ్ ఆనంద్ కుమార్‌గౌడ్ అధ్యక్షతన నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు విభాగాధ్యక్షులు, కంటెస్టెడ్ కార్పొరేటర్లు, విభాగ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

సంపూర్ణ శతావధానం బ్రోచర్ ఆవిష్కరణ

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 10: అవధాన ప్రక్రియలో నేటి సమాజంలోని పలు సమస్యలకు పరిష్కార వేదికగా దోహదపడుతుందని శతావధాన పండితుడు డాక్టర్ మారేపల్లి వేంకటరమణ పట్వర్ధన్ అన్నారు. తెలుగు విశ్వవిద్యాలయం, ప్రజ-పద్యం, అవధాన విద్యావికాస పరిషత్ సంస్థల ఆధ్వర్యంలో నాంపల్లిలోని తెలుగు వర్సిటీ ఆడిటోరియంలో ఏప్రిల్ 12 నుంచి 14వరకు డాక్టర్ మారేపల్లి వెంకటపట్వర్ధన్ నిర్వహణలో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొననున్న వంద మంది కవి పండితుల మధ్య ప్రతిష్టాత్మకంగా జరగనున్న సంపూర్ణ శతావధానం కార్యక్రమ బ్రోచర్‌ను గురువారం నఫీజ్‌రెసిడెన్సీలోని రమణాచారి క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. సంపూర్ణ శతావధాన కార్యక్రమ అధ్యక్షుడు నారుమంచి వేంకటకృష్ణ మాట్లాడుతూ తెలుగు భాషా సాహిత్యాలకు ఈ అవధాన కార్యక్రమం ఒక అపురూప కానుకగా నిలుస్తుందని అన్నారు. దర్శనమ్ ఆధ్యాత్మిక వార్తామాస పత్రిక సంపాదకులు వెంకటరమణ, అవధాన లబ్ధప్రతిష్టులైన మాడభూషి వేంకటాచార్య వేదిక, తిరుపతి వేంకటకవుల వేదిక, కొప్పరపు సోదర కవుల వేదిక, సిరిసినహళ్‌కృష్ణమాచార్య వేది క, గౌరీభట్ల రామకృష్ణశాస్త్రి వేదిక, అయాచిత నటేశ్వరశర్మ వేదికగా నామకరణం చేయడంతో పాటు విజయోత్సవ సభా వేదికకు అష్టకాల నరసింహారామశర్మ పేరు ను పెట్టినట్లు వెల్లడించారు. ఆముదాల మురళి సంచాలకులుగా వ్యవహరిస్తున్న ఈ కార్యక్రమంలో శాసన సభ్యులు కసిరెడ్డి నా రాయణరెడ్డి, ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు కె.వి. రమణాచారి, పద్మభూషణ్ కోడూరు ఈశ్వర వరప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు.

గెలుపు సూత్రాలు అంశంపై సదస్సు

సిటీ కాలేజీలో తెలంగాణ స్కిల్స్ అండ్ నాలెడ్జ్ సెంటర్, కెరీర్ గైడెన్స్ సెల్ సంయుక్తంగా యూపీఎస్సీ పరీక్షలలో గెలుపునకు అనుసరించవలసిన సూత్రాలు అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సివిల్ సర్వీసులపై ఆసక్తి ఉన్న విద్యార్థులు పాటించాల్సిన నిబంధనలను సూచించారు. 21 సెంచరీ అకాడమీ డైరెక్టర్ కృష్ణప్రదీప్, ఛీఫ్ మెంటార్ భవానీశంకర్ విద్యార్థులకు పలు అంశాలపై వివరించారు. కన్వీనర్ డా.జెవిఎన్. మల్లికార్జున, అధ్యాపకులు పాల్గొన్నారు.

– చార్మినార్, ఏప్రిల్ 10

నానల్ నగర్ లో ఎమ్మెల్యే పర్యటన

ప్రజలకు అంతర్గత రోడ్లను నిర్మించి ఇవ్వడానికి జీహెచ్ఎంసీ అధికారులు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గ ఎమ్మెల్యే మమ్మద్ కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. గురువారం నానల్ నగర్ డివిజన్లోని సాలార్జంగ్ కాలనీలో జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో కలిసి ఎమ్మెల్యే కౌసర్, కార్పొరేటర్ నసీరుద్దీన్లు పర్యటించారు. ఈ సందర్భంగా వీడీసీసీ రోడ్ల నిర్మాణానికి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

– మెహిదీపట్నం, ఏప్రిల్ 10

ఫంక్షన్‌హాల్ పనులను వెంటనే పూర్తి చేయాలి

ఎస్ఈ సహదేవ్ రత్నాకర్‌కు వినతిపత్రం ఇచ్చిన ఎం. ఆనంద్ కుమార్‌గౌడ్

అబిడ్స్, ఏప్రిల్ 10 : చుడిబజార్‌లోని మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని గోషామహల్ బీఆర్ఎస్ నేత కుమార్ గౌడ్ జీహెచ్ఎంసీ ఎస్ఈ సహదేవ్ రత్నాకర్‌ను కోరారు. గురువారం ఆయన బీఆర్ఎస్ నేతలతో కలిసి జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2016లో అప్పటి హోమ్ మంత్రి నాయిని నరసింహారెడ్డి చొరవతో చుడి బజార్లో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కోసం రెండు కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. అప్పటినుండి ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు నేటికీ పూర్తి చేయకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని వివరించారు. రెండేళ్లుగా కాంట్రాక్టర్ నిర్మాణ పనులు చేయడంలో విఫలమయ్యారని, సదరు కాంట్రాక్టర్‌ను తొలగించి, వేరే కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించాలని కోరారు. మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులు పూర్తి చేసే వరకు తాను నిద్రపోయేది లేదని పనులు పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే వరకు పోరాటం కొనసాగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ బంధుమిత్ర సేవా సంఘం ప్రధాన కార్యదర్శి సుమన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

హర్యానా నుంచి అక్రమంగా మద్యం తెచ్చిన వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తెలుగు యూనివర్సిటీ, ఏప్రిల్ 10 : పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా మద్యం బాటిళ్లను రైలులో తీసుకువచ్చిన ఓ వ్యక్తిని నాంపల్లి రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. సీఐ బి. ప్రవీణ్‌కుమార్ తెలిపిన వివరాల .. ఉత్తరప్రదేశ్ ఫజియాబాద్‌కు చెందిన శివ(20) హర్యానా నుండిచి 18 బ్లెండర్‌స్ప్రైడ్ ఫుల్ బాటిల్స్, మరో పది 8పీఎం ఫుల్ బాటిల్స్ కలిగిన బ్యాగుతో నాంపల్లి రైల్వే స్టేషన్ ఆవరణలో గురువారం ఉదయం అనుమానాస్పదంగా సంచరిస్తుండగా ఆర్పీఎఫ్, జీఆర్పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా చేపట్టిన తనిఖీలలో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కాగా విచారణలో ఆ మద్యం బాటిళ్లకు సంబంధించి ఎలాంటి ధృవీకరణ పత్రాలు లేకపోవడంతో సీజ్ చేసి శివను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. కాగా స్వాధీనం చేసుకున్న మద్యం విలువ రూ. 32,160లుగా ఉంటుందని అన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ద్విచక్ర వాహనాల దొంగలు అరెస్టు

అబిడ్స్, ఏప్రిల్ 10 : నిలిపి ఉన్న వాహనాలను నకిలీ తాళం చేతులతో దొంగిలించి తప్పించుకు తిరుగుతున్న ముగ్గురిని షాహినాయక్ గంజ్ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి రూ. 3.5 లక్షల విలువ చేసే ఆరు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ నాగం రవీందర్, డీఐ నందిపాటి రాములు తెలిపిన వివరాల ప్రకా రం.. మంచిర్యాలకు చెందిన మనోజ్ కు మార్ వ్యాస్, ఒడిస్సాకు చెందిన తపస్ అల్దార్, అశోక్, చూడిబజార్‌కు చెందిన పంకజ్‌కుమార్‌శివాల్ లు ముఠాగా ఏర్పడి కాలనీలలోని నివాసాల ముందు నిలిపి ఉన్న ద్విచక్ర వాహనాలను నకిలీ తాళం చెవులతో దొంగిలించి తప్పించుకు తిరుగుతున్నారు. చుడి బజార్లో ఫిబ్రవరిలో ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనం దొంగతనానికి గురి కావడంతో సంతోష్ కుమార్ షాహి నాయక్ గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఎస్సై భరత్‌రెడ్డి సిబ్బంది తో బేగంబజార్, భర్తన్ బజార్, అశోక్ బ జార్, ఉస్మాన్ గంజ్‌రహదారిలోని సీసీటీవీలను పరిశీలించి నిందితులలో ముగ్గురైన మనోకుమార్‌వ్యాస్, పంకజ్‌కుమార్, తపస్ అ ల్దార్ లను అరెస్టు చేసి వారి నుంచి ఆరు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సాకు చెందిన అశోక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులను ప ట్టుకున్న పోలీసులను సౌత్ వెస్ట్ జోన్ డీసీ పీ చంద్రమోహన్, గోషామహల్ ఏసీపీ కె.వెంకటరెడ్డి అభినందించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మెహిదీపట్నం : జల్సాలకు అలవాటు పడ్డ యువకులు బాలుడితో కలిసి ద్విచక్ర వాహనాలను దొంగిలించి తప్పించుకు తిరుగుతున్నారు. వీరిని విశ్వసనీయ సమాచారంతో గురువారం సాయంత్రం హుమాయున్ నగర్ పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆసిఫ్‌నగర్ ఏసీపీ విజయ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ మల్లేశ్ అదనపు ఇన్స్పెక్టర్ బాలకృష్ణలతో కలిసి వివరాలను వెల్లడించారు. ఎర్రగడ్డకు చెందిన ఫర్దీన్ అలీ (19), మ హ్మద్ ఫైజల్ అనే (19) ఇద్దరు దొంగలను అరెస్టు చేశారు. ఈ నిందితులు గురువారం సాయంత్రం నాంపల్లిలోని యూసుఫైన్ దర్గా రోడ్డులో బైక్‌పై వెళుతుండగా పట్టుబడ్డారు. దొంగిలించబడిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. హోండా యాక్టివాతో సహా అనుమానితుల నుంచి రెండు ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏప్రిల్ 1 వ తేది తన ఇంటి పార్కింగ్ స్థలం నుంచి హోండా యాక్టివా దొంగిలించబడిందని కందుల సృజన్ రావు అనే ప్రైవేట్ ఉద్యోగి ఫిర్యాదుతో కేసు ప్రారంభమైంది. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. విజయ్ శ్రీనివాస్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి. బాల కృష్ణ నేతృత్వంలోని హుమాయున్ నగర్ పోలీసుల క్రైమ్ బృందం అనుమానితులను పట్టుకుంది. విచారణ సమయంలో, అనుమానితులు రెండు నేరాలను అంగీకరించారు.

పోన్ల దొంగలు అరెస్ట్

అబిడ్స్ ఏప్రిల్ 10: శ్రీరామనవమి సందర్భంగా నిర్వహించిన శోభాయాత్రలో భక్తుల ఫోన్లను దొంగిలించిన ఇద్దరిని షాహినాయక్‌గంజ్ పోలీసులు అరెస్టు చేసి వారి నుంచి 3 ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎండీ ఆయాజ్, కాంబ్లే రతన్, అమీర్, అమీర్ ముఠాగా ఏర్పడి భక్తుల నుంచి ఫోన్లు చోరీ చేసి తప్పించుకు తిరుగుతున్నారు. సీసీఎస్ డీసీపీ ఆదేశాల మేరకు మంగళహాట్, షాహి నాయక్ గంజ్ పోలీసులు సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా మహమ్మద్ ఆయాజ్ కాంబ్లే రతన్ ను అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కార్వాన్ పరిధిలో నలుగురు..


వివరాలు వెల్లడిస్తున్న టప్పాచబుత్రా డీఐ అభిలాష్

కార్వాన్, ఏప్రిల్10 : దొంగతలనాలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను టప్పాచబుత్రా పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ అభిలాష్ తెలిపిన ప్రకారం.. మహ్మద్ షానవాజ్ అలియాస్ షాను (45), మహ్మద్ మోసిన్(35), ముదస్సిర్ ఖాన్(37), అహ్మద్ నలుగురు మైలార్‌దేవ్ పల్లికి చెందిన వారు. ఈ నలుగురిలో మహ్మద్ షానవాజ్ ఇప్పటివరకు నగరంలోని 19 పోలీస్ స్టేషన్‌లలో వివిధ నేరాలలో నిందితుడు. అనీల్‌కుమా అనే వ్యక్తి ఈ నెల 7న గోల్డెన్ ప్యాలెస్ హోటల్ వద్ద ఈ నలుగురు నిందితులు ఉన్న ఆటో ఎక్కి తాళ్లగడ్డలో దిగాడు. అయితే తన జేబులో ఉన్న ఫోన్, రూ.6,600 నగదు దొంగతనానికి గురైనట్లు గుర్తించి టప్పాచబుత్రా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకోవడంతో పాటు వారి వద్ద నుండిచి ఫోన్, ఒక ఆటో రిక్షా (టీఎస్05 యూఈ7459), రూ. 4000 లు స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని రిమాండ్‌కు తరలించి నట్లు తెలిపారు.

వృద్ధుడు మృతి

కాచిగూడ, ఏప్రిల్ 10 : రైల్వేస్టేషన్లో వృద్ధుడు మృతి చెందాడు. కాచిగూడ రైల్వే రైల్వే పోలీసులు తెలిపిన ప్రకారం.. గుర్తు తెలియని వృద్ధుడు(65)శివరాంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం చివర్లో అనారోగ్యంతో ఉంటూ గురువారం మృతి చెందాడు. రైల్వే పోలీసులు మృతదేహన్ని ఉస్మానియా దవఖానకు తరలించారు. మృతుని ఒంటిపై గోధుమ రంగు చొక్కా, నీలిరంగు ప్యాంట్, ధరించి ఎత్తు 5.3 ఉన్నట్లు పేర్కొన్నారు

సోషల్ మీడియా విలువలను పాటించాలి

జ్యోతి ప్రజ్వలనం చేసి సభను ప్రారంభిస్తున్న వేణుగోపాలాచారి

రవీంద్రభారతి, ఏప్రిల్ 10: సోషల్ మీడియా విలువలకు కట్టుబడి సమాజమార్పునకు పనిచేయాలని, కాని దీనికి విరుద్ధంగా సోషల్ మీడియా అసభ్య పదజాలను ఉపయోగిస్తూ ఇష్టానుసారంగా వార్తలు ప్రచారం చేయడం సరికాదని మాజీ కేంద్ర మంత్రి బీఆర్ఎస్ నేత డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. హంస-3 పబ్లిక్‌పల్స్ మీడియా ఆధ్వర్యంలో హంసనాదం పేరిట ఆధ్యాత్మిక, సామాజిక, విద్యా, వైద్య, ఆర్థిక, సాంస్కృతిక అంశాలపై రవీంద్రభారతిలో సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తలుగా వేణుగోపాలచారి, సినీ హాస్య దర్శకుడు రేలంగి నరసింహారావు, ఆధ్యాత్మిక ప్రవచన సామ్రాట్ కూచింభట్ల నరసింహమూర్తి విచ్చేసి జ్యోతి ప్రజ్వలనం చేసి ఆధ్యాత్మిక ప్రవచక సామ్రాట్ కూచింభట్ల నరసింహమూర్తిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వేణుగోపాలచారి మాట్లాడుతూ నేటి సమాజంలో సోషల్ మీడియా అనేక అనార్ధాలకు దారి తీసే విధంగా ప్రచారం చేస్తున్నారని, హంస-3 పబ్లిక్ పల్స్ మీడియా సామాజిక సేవతోపాటు ఆధ్మాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ విలువలకు కట్టుబడి ఉందన్నారు. సభకు ముందు ఆధ్మాతిక ప్రవన సామ్రాట్ కూచింభట్ల నరసింహమూర్తి సంగీత గానకచేరి కార్యక్రమం వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నది. సభకు ముందు చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యప్రదర్శన మంత్రముగ్దులను చేసింది. ఈ కార్యక్రమంలో హంస-3 సంపాదకులు ఈశ్వర్ వేణుగోపాలశర్మ తదితరులు పాల్గొన్నారు.

పేదల జోలికి వస్తే సహించేది లేదు

ఎమ్మెల్యే తలసానిని కలిసిన దాసారం ప్రజలు

బేగంపేట్, ఏప్రిల్ 10; పేదల జోలికి వస్తే సహించేది లేదని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హెచ్చరించారు. సనత్‌నగర్‌లోని దాసారంలో సుమారు 300 కుటుంబాలు గత 30 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని అన్నారు. కాగా బుధవారం కొందరు వ్యక్తులు తమ ప్రాంతానికి అనుచరులతో వచ్చి గుడిసెలు ఖాళీ చేయాలని హెచ్చరించడంతో ఆందోళనకు గురైన వారు గురువారం వెస్ట్ మారేడ్ పల్లిలోని కార్యాలయం వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎన్నో సంవత్సరాల నుంచి తాము ఇక్కడే ఉంటున్నామని, ఇప్పుడు తమను వెళ్లిపోవాలంటే ఎక్కడికి పోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రెవెన్యూ, పోలీసు, జీహెచ్ఎంసీ తదితర శాఖల అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. పేదల జోలికి రాకుండా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని అండగా ఉంటామని వారికి భరోసా ఇచ్చారు. బాధితుల వెంట సనత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, అమీర్ పేట మాజీ కార్పొరేటర్ నామన శేషు కుమారి, అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు సురేశ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 10: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఓ ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ(టెక్నాలజీ మేనేజ్మెంట్) మొదటి సెమిస్టర్, ఎంపీఈడీ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలతోపాటు దూరవిద్య ద్వారా అందించే ఎంసీఏ పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్సైట్ www.osmania.ac.inలో చూసుకోవాలని సూచించారు.

ఓయూ అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీల ఫలితాలు..

ఓయూ అంతర్ కళాశాలల సాంస్కృతిక పోటీల ఫలితాలను అధికారులు విడుదల చేశారు. ఈ పోటీలను ఈనెల 4, 5 తేదీల్లో ఠాగూర్ ఆడిటోరియం, టెక్నాలజీ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి జ్ఞాపిక, ప్రశంసాపత్రాలను ఈనెల 26వ తేదీన నిర్వహించనున్న ఓయూ వ్యవస్థాపక దినోత్సవం ప్రదానం చేయనున్నట్లు వివరించారు.

డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని డిగ్రీ కోర్సుల పరీక్షా ఫీజును స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.బీఏ, బీకాం, బీఎస్సీ, బీఎస్సీ ఆనర్స్, బీబీఏ, బీఎస్.డబ్ల్యూ తదితర కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షా ఫీజును ఈనెల 30వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో వచ్చేనెల 7వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను జూన్ నెలలో నిర్వహించనున్నట్లు, పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు.

వెంటనే విధుల్లోకి తీసుకోవాలి

మాట్లాడుతున్న సుమిత్ర, నాగమల్లేశ్వరి, రుక్మిణి

కాచిగూడ, ఏప్రిల్ 10: బర్కత్పురా ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న అటెండర్, స్వీపర్స్ లను అకారణంగా తొలగించిన డిపో మేనేజర్ వెంటనే వీధిలోకి తీసుకోవాలని బాధితులు ఆర్టీసీ ఉన్నతాధికాలను వేడుకున్నారు. గురువారం కాచిగూడ తుల్జాభవన్లో విలేకరులతో అటెండర్ సుమిత్ర, స్వీపర్స్ నాగమల్లేశ్వరి, రుక్మిణి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బర్కత్పురా డిపోలో పని చేస్తున్నామని, ఇటీవలే కొత్త కాంట్రాక్టర్ మల్లారెడ్డి అకారణంగా విధుల్లో నుంచి తొలగించారని, దీంతో మా కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. బర్కత్పురా డిపో మేనేజర్ మంజుల కొత్త కాంట్రాక్టర్‌తో చేతులు కలిపి తమను విధుల్లోంచి తొలగించాలరని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించిన అటెండర్,స్వీపర్సులను వెంటనే వీధిలోకి తీసుకోవాలని, లేని పక్షంలో ఆర్టీసీ ఎండీ, ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.

బస్తీ చలో అభియాన్..



బీజేపీ ఆదేశాల మేరకు బస్తీ చలో అభియాన్ కార్యక్రమాన్ని జాంబాగ్‌డివిజన్ పరిధిలోని మాల కుంటలో నిర్వహించారు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జాంబాగ్ డివిజన్ ఇన్‌చార్జి డి. గోపాల్ జి, వి. పాండు యాదవ్, వనమాల గోపాల్, రాజ్‌కుమార్, మయూర్ కలేకర్, అమర్ సింగ్, జగపతి, కార్యకర్తలు పాల్గొన్నారు.

– అబిడ్స్, ఏప్రిల్ 10

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

రవీంద్రభారతి, ఏప్రిల్10 : రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమ్ ఆద్మీపార్టీ పోటీ చేస్తుందని తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ దిడ్డి సుధాకర్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి అభ్యర్థుల దరఖాస్తు చేసుకునేందుకు ఆఫ్ కూఆర్ కోడ్ పోస్టర్‌ను విడుదల చేశారు.గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ సభ్యులు కాకపోయినా ఎవరైనా ఆమ్ ఆద్మీపార్టీ నుంచి పోటీ చేయడానికి ఆప్ కూఆర్ కోడ్‌ను ఉపయోగించి దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో యమునాగౌడ్, జావీదత్ షరీఫ్, నర్సింగ్, డా.లక్ష్యనాయుడు, సుధారాణి, షాబాజ్, స్వామి,సురేస్ దితరులు పాల్గొన్నారు.